క్లుప్తంగా

థ్యాంక్యూ సీఎం సార్..



మళ్లీ జగనన్నే సీఎం కావాలని ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పింఛన్‌దారులు

ఉరవకొండ: పట్టణంలోని తలారివీధిలో పింఛన్‌దారులు 'థ్యాంక్యూ.. సీఎం సార్' అంటూ కృతజ్ఞతలు తెలపడంతోపాటు సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. శుక్రవారం పాత పింఛన్‌దారులతో పాటు 20 మంది కొత్త పింఛన్‌దారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉపసర్పంచ్ వన్నప్ప ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. పింఛన్‌దారులు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ ఠంచన్‌గా పింఛన్ అందిస్తున్న జగన్ మరోసారి సీఎం కావాలని ఆకాంక్షించారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

కూడేరు: సత్ప్రవర్తనతో మెలగాలని తహసీల్దార్ శేషారెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఉదిరిపికొండలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సత్ప్రవర్తనతో మెలగాలని తహసీల్దార్ వారికి సూచించారు. నాటు సారా, కర్ణాటక మద్యం విక్రయిస్తూ మళ్లీ పట్టుబడితే ఏడాది పాటు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉరవకొండ: మండలంలోని నెరిమెట్ల ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం పెద్దన్న, పీడీ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి మణికంఠ అండర్–19 విభాగంలో, ఎనిమిదో తరగతి విద్యార్థి ఇందు అండర్–17విభాగంలో జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు జనవరి 2024లో బీహార్ రాజధాని పాట్నాలో జరిగే జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

దివ్యాంగులపై చిన్నచూపు వద్దు



పోస్టర్లు విడుదల చేస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: దివ్యాంగులపై చిన్నచూపు వద్దని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 3న నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు స్వచ్ఛంద సంస్థలు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను మంత్రి విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులను వివక్షత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముందస్తుగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఎల్‌ఏఎంపీ సంస్థ డైరెక్టర్ సాల్మన్‌పాల్, సీవైఎస్ సంస్థ ఏలూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి.మాన్‌సింగ్, కేవైఆర్‌డీ సంస్థ కృష్ణా జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మిరప రైతులకు అవగాహన



ఆర్.కొట్టాలలో మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారులు

విడపనకల్లు: మిరప రైతులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై ఉద్యానశాఖ అధికారి నెట్టికంఠయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సైంటిస్టు డాక్టర్ సుబ్రమణ్యం పలు సలహాలు సూచనలిచ్చారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మిరప రైతులకు సైంటిస్టులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రైతులతో కలిసి విడపనకల్లు, ఆర్.కొట్టాల గ్రామ రైతులు సాగు చేసిన మిరప పంటను సైంటిస్టులు పరిశీలించారు. అధికారుల సలహాల మేరకు మందులు వాడితే అధిక దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ సహాయ సంచాలకుడు నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం పట్టణంలో ఎయిడ్స్ నియంత్రిస్తామని ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రాయదుర్గంటౌన్: ప్రాణాంతక ఎయిడ్స్/హెచ్ఐవీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యశాఖ, ఐసీటీసీ, మాస్ ఎడ్యుకేషన్, ఆరోగ్య సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ప్రభుత్వ ఇన్‌చార్జ్ వైద్యాధికారి మాధవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్‌తో కలిసి విప్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. వినాయక సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎయిడ్స్‌ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని ఎయిడ్స్‌పై ప్రతిజ్ఞ చేశారు. విప్ మాట్లాడుతూ అందరితోపాటు ఎయిడ్స్ రోగులను సమానంగా చూడాలన్నారు. హెచ్ఐవీ మహమ్మారిని పారదోలేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, మండల కోఆప్షన్ సభ్యులు దిలావరుల్లా, నాగిరెడ్డి, మాస్ ఎడ్యుకేషన్, ఆర్గనైజేషన్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ అశోక్, ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట, ఉద్దేహాళ్, ఉప్పరహాళ్, లింగదహాళ్ తదితర గ్రామాల్లోని జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలసి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీలక్ష్మి, మల్లీశ్వరి, కుమారరాజా, గీతా భార్గవి, హెల్త్ ఎడ్యుకేటర్ విజభారతి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వాస్పత్రి నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లోజి, వైద్యాధికారి డాక్టర్ గంగాధర్,ఐ సీటీసీ విభాగం ఇన్‌చార్జ్ కైలాష్, లయన్స్ అధ్యక్షుడు జయచంద్ర, గణేష్‌బాబు, లక్ష్మీనారాయణ, రిడ్స్ సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. మండల వైద్యాధికారిణి సౌమ్య రెడ్డి, డాక్టర్ శ్రావణి, సూపర్ వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

కుందుర్పి: స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనరశింహ, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంబదూరు: రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సీడీపీఓ వనజ అక్కమ్మ, రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసురెడ్డి, డైరెక్టర్ యశోదమ్మ, భాగ్యమ్మ,ప్రిన్సిపాల్ చిక్కబొమ్మప్ప, వైద్య సిబ్బంది,ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, విద్యార్థులుపాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని పాల్తూరులో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అరుణకుమారి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి,, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సామూహిక గృహ ప్రవేశాలు



మాట్లాడుతున్న హౌసింగ్ డీఈఈ శైలజ

కళ్యాణదుర్గం: డిసెంబర్ మొదటి వారంలో రెండో విడత సామూహిక జగనన్న గృహ ప్రవేశాలు చేపట్టనున్నట్లు హౌసింగ్ డీఈఈ శైలజ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, మెప్మా ఆదినారాయణరెడ్డి, హౌసింగ్ ఏఈ రామ్మోహన్‌తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి నిర్మాణాల పురోగతిని పరిశీలించాలన్నారు. ఇల్లు కట్టుకోలేని వారిని గుర్తించి వెంటనే పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది ఉంటే మెప్మా ద్వారా రుణం మంజూరు చేయించి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం లే అవుట్లలో ఇళ్ల పురోగతిపై ఆమె ఆరా తీశారు. కార్యక్రమంలో వలంటీర్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం: నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ సాలమాన్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనరసయ్య, హౌసింగ్ ఏఈ లోక్‌నాథ్ చౌదరి, ఈఓఆర్డీ బాలాజీతో కలిసి పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సీఎం జగన్‌తోనే రైతు సంక్షేమం



గుండ్లపల్లిలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమ ప్రభుత్వమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్లపల్లిలో రూ.21.8 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఏఓ పృథ్వీసాగర్, సర్పంచ్ పురుషోత్తం, వైస్ ఎంపీపీ రేఖమ్మ, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు త్రిలోక్‌రెడ్డి, గజేంద్రరెడ్డి తదితరులతో కలసి మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆర్‌బీకే కార్యాలయ ఆవరణలో అధికారులు పార్టీ నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యే మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి సీఎం కృషి



చేనేత నాయకులతో మాజీ ఎమ్మెల్యే విశ్వ

- రూ.1.64 కోట్లతో ఉరవకొండకు చేనేత క్లస్టర్ మంజూరు చేయించాం
- మాజీ ఎమ్మెల్యే విశ్వ, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పాజి

ఉరవకొండ: జవసత్వాలు కోల్పోతున్న చేనేత పరిశ్రమకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీవం పోశారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక తొగట వీరక్షత్రియ కల్యాణ మండపంలో ఉరవకొండకు రూ.1.64 కోట్లతో నూతనంగా మంజూరైన పెన్న అహోబిలేశ్వర చేనేత బ్లాక్ లెవెల్ క్లస్టర్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ, క్లస్టర్ ప్రతినిధి చందా చంద్రమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కృషి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య సహకారంతో ఉరవకొండకు పెన్న అహోబిళేశ్వర బ్లాక్ లెవెల్ క్లస్టర్ సాధించుకున్నామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత పరిశ్రమకు సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 84 వేల మంది కార్మికులకు రూ.24 వేల చొప్పున నేతన్న నేస్తం అందించారన్నారు. గత నాలుగేళ్లలలో ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే నేతన్న నేస్తం ద్వారా 12.65 కోట్లు మంజురైందన్నారు. ఉరవకొండలో చేనేతల అభివృద్ధి కోసం రెండో క్లస్టర్ మంజూరు చేయించామన్నారు. జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి శ్రీరంగం అప్పాజీ మాట్లాడుతూ ఉరవకొండ క్లస్టర్ 1.64 కోట్లతో మంజూరైందన్నారు. మొత్తం 320 మంది సభ్యులు ఉంటారని, మొదటి విడతగా క్లస్టర్ నిర్వహించడానికి రూ.59 లక్షలు మంజురైందన్నారు. క్లస్టర్ ప్రతినిధి చంద్రమ్మ మాట్లాడుతూ చేనేత క్లస్టర్‌ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే రూ.కోటి విలువ చేసే 20 సెంట్ల స్థలాన్ని క్లస్టర్ నిర్మాణానికి పంచాయతీ కేటాయించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, చేనేత నాయకులు ఎంసీ నాగభూషణం, మిడతల చంద్రమౌళి, చెంగల మహేష్, గట్టు ఎర్రిస్వామి, నిమ్మల వెంకటరమణ, కొత్తపల్లి హరినాథ్, కాసుల ఆంజనేయప్రసాద్, వాసు, బీరేశివ, కరూర్ వెంకటేష్, సీడీఓ విష్ణేష్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఈఓ గౌస్‌సాహెబ్, పట్టణ నాయకులు వడ్లషేక్షావలి, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ

బెళుగుప్ప: మండలంలోని గుండ్లపల్లికి చెందిన నక్క లాలుస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నామినీ అయిన మృతుని భార్య ఇందిరమ్మకు శుక్రవారం వైఎస్సార్ బీమా రూ.5లక్షలను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్థానిక నాయకులతో కలసి అందజేశారు. మృతుడు అక్టోబర్ 29న ద్విచక్ర వాహనంలో వెళ్లా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వైఎస్సార్ ప్రమాద బీమా మంజూరైంది. కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తం, వైస్ ఎంపీపీ రేఖమ్మ, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు వినతి

రాయదుర్గంటౌన్: గతంలో రోడ్డు విస్తరణతో తొలగించిన వాల్మీకి విగ్రహాన్ని పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో మళ్లీ ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి కోరింది. ఈ మేరకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డితోపాటు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్టీ సిద్దప్ప, ఉపాధ్యక్షుడు మల్లికార్జున, సంయుక్త కార్యదర్శి పవన్‌కుమార్, కౌన్సిలర్ పద్మజ, నాగరాజు(ఓబు) తదితరులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విగ్రహం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, సర్పంచ్ హసీనాబీ బావ ఇనయతుల్లా (67) శుక్రవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు.

సమస్యలు పరిష్కరించండి

కళ్యాణదుర్గం రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్‌కు అంగన్‌వాడీ సిబ్బంది వినతి ప్రతం అందజేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు, యూనియన్ నాయకులు పాతక్క, తులసి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పథకాలపై సమీక్ష

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్య పథకాలపై విజయవాడ నుంచి హెల్త్ కమిషనర్ నివాస్ మెడికల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌కు పలు మండలాల మెడికల్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ, సీహెచ్‌సీలలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పథకాలపై కమిషనర్ ఆరా తీశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు విజయేంద్ర, రిహా, వేణు కార్తికేయ, సోమేశ్ పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండల కేంద్రానికి చెందిన బెస్త శాంతప్ప (47) గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడని ఎస్ఐ రంగడుయాదవ్ శుక్రవారం తెలిపారు. నవంబర్ 10న ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తూ ఓబుళాపురం సమీపాన కుక్క అడ్డురావడంతో కిందపడి అతడు గాయపడ్డాడు. సుమారు 20 రోజుల పాటు చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



బెళుగుప్ప మండలం గుండ్లపల్లిలో గ్రామ అభివృద్ధి సూచిక బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, గౌని ఉపేంద్రరెడ్డి

బెళుగుప్ప: సంక్షేమ పథకాల సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని గుండ్లపల్లిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ మండల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా ఈఓఆర్‌డీ మాధవరెడ్డి, పార్టీ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, సర్పంచ్ పురుషోత్తం, వైస్ ఎంపీపీ రేఖమ్మ, రాష్ట్ర నాయకుడు త్రిలోక్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఎంపీపీ పెద్దన్నతో కలసి రూ.16.4 కోట్ల అభివృద్ధి సూచిక బోర్డును మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి పార్టీ జెండాను ఎగురవేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్న సంక్షేమ పథకాల లబ్ధి 90 శాతం కుటుంబాలకు చేకూరిందన్నారు. సీఎం జగన్ కరోనా సమయంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగించి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కృషిచేశారన్నారు. అయితే కరోనా సమయంలో పత్తాలేని టీడీపీ నాలుగున్నరేళ్ల నిమ్మకుండి కేవలం వచ్చే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి మాత్రమే ప్రజల్లోకి వస్తున్నారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ దొంగ ఓట్లతో గెలిచే అలవాటు మానుకోలేక పాదర్శకంగా ఓట్ల తొలగింపు చేపట్టిన జిల్లా అధికారులను బెదిరిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఆవులెన్న సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, పార్టీ మండల జనరల్ సెక్రటరీ వెంకటరెడ్డి, మారుతిరెడ్డి, గజేంద్రరెడ్డి, సర్పంచ్‌లు రామిరెడ్డి, రమేష్, రుద్రానంద, ఎంపీటీసీ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,రాజగోపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ముస్లిం మైనారిటీలకు సముచితస్థానం

రాయదుర్గంటౌన్/బొమ్మనహాళ్/ఉరవకొండ/వజ్రకరూరు/బ్రహ్మసముద్రం/కణేకల్లు/గుమ్మఘట్ట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ పాలనలో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం లభించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 15వ సచివాలయం పరిధిలోని 26, 27 వార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్లు ఆఫ్గన్ ఫక్రుద్దీన్, లుబ్నా గజాలతో కలసి వారు ప్రారంభించారు. తొలుత సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డును ప్రారంభించి, అనంతరం సచివాలయ సమీపంలో పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

- బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లు గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ మాజీ మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్ వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, సర్పంచ్ ముక్కన్న తదితరుల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.
- ఉరవకొండ మండలంలోని నింబగల్లు సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, ఈఓఆర్‌డీ చంద్రమౌళి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, నాయకులు ఈశ్వర్, చిదంబరి, హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు సచివాలయం–2 పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, సర్పంచు మోనాలిసా, గ్రామ కార్యదర్శి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.
- బ్రహ్మసముద్రం మండలంలోని కన్నేపల్లిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, వైస్ ఎంపీపీ సునందమ్మ , నాయకులు బాధపల్లి , నరసింహులు, మద్ది లేటి రాజు, గజేంద్ర పాల్గొన్నారు.
- కణేకల్లు మండలంలోని గరుడచేడు గ్రామంలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, సర్పంచు వన్నూరుస్వామి, ఎంపీటీసీ వంద్రయ్య, నాయకులు తిప్పేస్వామి, జయరాములు, ప్రకాష్ పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట మండలంలోని బీటీ ప్రాజెక్టు గ్రామంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ ఆర్.టి. కాంతరెడ్డి, నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లులో..



వజ్రకరూరులో..



బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లిలో ..



కణేకల్లు మండలం గరుడచేడులో ..

ఆయుష్మాన్ కార్డులు పేదలకు వరం

శెట్టూరు: ఆయుష్మాన్ భారత్ కార్డులు నిరుపేదలకు వరమని జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ అన్నారు. శనివారం మండలంలోని అయ్యగార్లపల్లి, కనుకూరు గ్రామాల్లో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీసీ కార్డుల పంపిణీ, పీఎం కిసాన్, పీఎం ఆవాస్ యోజన పథకాలపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, ఎంఈఓ శ్రీధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, ఏపీఎం సర్దానప్ప, ఏపీఓ రమేష్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఈ- క్రాప్ బుకింగ్ ప్రారంభం

కణేకల్లు: మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన వివిధ రకాల పంటలపై ఈ–క్రాప్ బుకింగ్ శుక్రవారం ప్రారంభించినట్లు వ్యవసాయశాఖ అధికారి ఎ.శ్రవణ్‌కుమార్ తెలిపారు. తొలిరోజు మాల్యం, సొల్లాపురం, పెనకలపాడు, ఎన్.హనుమాపురం, తుంబిగనూరు తదితర గ్రామాల్లో పప్పుశనగ పంటకు సంబంధించి ఈ- క్రాప్ బుకింగ్ చేశామన్నారు. ఎంపీఈఓలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పొలాల వద్దకొచ్చి ఈ–క్రాప్ బుకింగ్ చేశామన్నారు.

ముగిసిన గౌరమ్మ జాతర

బ్రహ్మసముద్రం: మండలంలోని పోలేపల్లిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గౌరమ్మజాతర ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. భక్తుల కోలాహలం నడుమ గౌరీ దేవి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గ్రామ సమీపంలో చెరువులో నిమజ్జనం చేశారు.

బళ్లారికి వెళ్లి పింఛన్ అందజేత

ఉరవకొండ: పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలో వితంతు పింఛన్‌దారు బోయ లక్ష్మి తీవ్ర కడుపు నొప్పితో బళ్లారిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీరు చేజాల నాగార్జున శుక్రవారం బళ్లారికి వెళ్లి ఆమెకు పింఛన్ అందించారు. వలంటీర్ సేవలను పలువురు అభినందించారు.